# భారతదేశ పతనానికి పదకొండు కారణాలు



ఆంగ్లోపన్యాసం : కళాప్రపూర్ణ బళ్ళారి టి. రాఘవ

అనువాదం : డా॥ సోమసుందర్

(గిరీశం ఉద్ఘాటించిన)

# భారతదేశ పతనానికి పదకొండు కారణాలు


ఆంగ్లోపన్యాసం:

కళాప్రపూర్ణ మహా నటశేఖర

**బళ్ళారి టి. రాఘవ**

అనువాదం:

**డా॥ ఆవంత్స సోమసుందర్**



**కళాకేళి పబ్లికేషన్స్**

**పిఠాపురం**

**BHAARATA DESA PATHANAANIKI PADAKONDU KAARANAALU**

**by Bellary T. Raghava**

తెలుగు అనువాదం: **డా॥ ఆవంత్స సోమసుందర్**

ప్రతులు: 1000

ప్రథమ ముద్రణ: జూన్, **1994**

**వెల: రూ.30**

ప్రతులకు:
డా. సోమసుందర్
కళాకేళి
పిఠాపురం.
ఫోన్: 9347848905

**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్**
4-1-435, విజ్ఞాన భవన్, బ్యాంకు స్ట్రీట్,
హైదరాబాదు-500 001

**విశాలాంధ్ర బుక్ హౌస్**
విజయవాడ, హైదరాబాదు, గుంటూరు, విశాఖపట్నం,
అనంతపురం, తిరుపతి, హన్మకొండ, కాకినాడ.

ముద్రణ: అభిసారిక ప్రెస్, సామర్లకోట.

# భారతదేశ పతనానికి

# పదకొండు కారణాలు

నాకీ సదవకాశం కల్పిస్తూ ఆహ్వానించిన ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఉపాధ్యక్షులకు (సర్ కట్టమంచి రామలింగారెడ్డి), సెనేట్ సభ్యులకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను.

నేనీ ఆహ్వానాన్ని హృదయపూర్వక ఆనందంతో ఆమోదిస్తున్నాను. ఈ సభాస్థలిని ఒక తరగతి గదిగా భావిస్తున్నాను.

నేను ప్రధానంగా నటుడ్ని. ఇంతవరకూ ఎన్నో పాత్రలు ధరించాను; నటించాను. ముందు ముందు యింకా ఎన్నో పాత్రలు స్వీకరించవలసి వుంది. ఈ విశ్వవిద్యాలయం నాకిప్పుడొక సదవకాశ మిచ్చింది. నటనా సాధనలో నేను పొందిన అనుభవాలను ఒక్కసారి సమీక్షించుకొని ఫలితార్థాలను వివరించుకోవలసి ఉంది. నేను ధరించిన పాత్రల ద్వారా ఎన్నో ప్రతిస్పందనలు పొందాను. ఎన్నో అనుభవాలను గడించు కున్నాను. వాటి సంస్మరణే ఒక నటుడికి మిగిలే ఆనందకర ఫలశ్రుతి.

కొంచెం వ్యవధి తీసుకుని స్థిరచిత్తంలో అనుభవాలను, అనుభూతు లను స్మరించుకొని పొందిన జయాపజయాలను సమీక్షించు కోవడం అవసరమే. చిత్తశుద్ధి గల నటుడికి రంగస్థలానుభవంలో సాధారణంగా లోపాలే అధికంగా స్ఫురిస్తాయి.

మన రంగస్థల పరిస్థితులూ ఉపయుక్తమయ్యే పరకిరాలు ఆశాభంగమే కలిగిస్తాయి. కనక ఒక నటుడి హృదయంలో ఎన్నో ఫిర్యాదు లుంటాయి. ముఖ్యంగామన ప్రేక్షకులలొ గల అజ్ఞానం వల్ల పరిశుద్ధ నటన అవగాహన కందడం లేదు అందువల్లనే ఎందరో నటులు ఫిర్యాదుల పుస్తకాన్ని తమ బాధలతో నింపి, దాంతో తమ కర్తవ్యం తీరినట్లు భావిస్తున్నారు. మరికొందరు ఒక అడుగు ముందుకువేసి,మన రంగస్థలాభివృద్ధికి కొన్ని సూచనలు చేస్తారు.

ఏమైనా ఇప్పుడున్న పరిస్థితి అసంతృప్తినే కల్గిస్తోంది. ఈ అసంతృప్తి నుంచి ఒక ఆశాబీజం కూడా మొలకెత్తి పెరగగలదనే నేను భావిస్తాను. కొన్ని చేర్పులు, మార్పులు చేసినంత మాత్రంలో మన రంగస్థలం ఆధునిక రంగస్థల శోభ నందుకోగలదనుకోవడం పొరపాటు. నటుని సృజనాత్మక ప్రతిభ జాగృతం కావడానికి, రంగస్థలం ప్రగతిని సాగించడానికి మౌలికమైన మార్పులెన్నో రావాలి.

పుట్‌లైట్లు రంగస్థలికి రక్తం వంటివి. నటునిగా నేను ఎన్నో లోపాలను వివరించగలను. రంగస్థలాభివృద్ధికి ఎన్నో నూత్నాంశాలు చెప్పగలను. చిన్న రంగస్థలమో, విశాల రంగస్థలమో, దేన్ని గురించైనా ఎన్నో వాస్తవిక విషయాలు చెప్పుకోగలం. విశాల రంగస్థలం గురించి కూడా ఉన్న లోపాలు చెప్పుకోవడం కన్న వాటిని సవరించుకోగల మార్గాలు, అవకాశాలు వివరంగా చర్చించుకోవడమే మంచిది. మీవంటి సహృదయల ముందు నామనోభావాలును బహిరంగపరచడం నా అదృష్టం ప్రేక్షకులు నా ముందున్నారు అనే అవగాహన ప్రధానాంశం కాదు.

నారక్తంలోనే పుడ్‌లైట్స్ ఉన్నాయి. పైగా నాకు నటునిగాను, ప్రేక్షకునిగానూ ఏకకాలం అనుభవద్వయాన్ని పొందగల శక్తి ఉంది ఆ శక్తి ఆకర్షవంతమే. ఒక్కొక్కప్పుడు ఈ రెంటికీ నడుమ విభాజ్య రేఖను కల్పించడం అసాధ్యమని అనిపిస్తుంది. రంగస్థలం మీద నుంచి నటించడం, ప్రేక్షకునిగా ఆడిటోరియం నుంచి పరిశీలించడం అనేవి రెండుగా విడదీయడం అసాధ్యమనిపిస్తుంది. నిజానికి అదృశ్యమైన ప్రేక్షకులనుండి నేను ఎన్నడూ పారిపోలేదు.

నా ప్రదర్శన లన్నింటిలోనూ అలాంటి అనుభూతి నాకు నిరంతరాయమే. అది నా నరాలపై అధివసిస్తుంది. కళ్ళ ఎట్టఎదుట కన్పించే ప్రేక్షకులనే ఆపేక్షిస్తాను; ఆ ప్రేక్షకులే నా రక్తంలో రక్తం! వారే నాకు సాక్షాత్తు బంధుజనం. అంతేకాదు–నేను వారిలో అసంఖ్యాక రూపురేఖలతో లీనమై

ఉన్నాననిపిస్తుంది. నా కంటికి కన్పించే ప్రేక్షకుల వల్ల ఒక పరిపూర్ణానుభూతి నాకేర్పడుఉంది. అది అవిభ్యామైనదీ, అసదృశమైనదీను. ఆ విధంగా పరిపూర్ణత్వం పొందకపోతే ప్రదర్శన జయం పొందదు. అపజయం తాత్కాలికమే కావచ్చు. వెంటనే నేను గ్రీన్‌రూం లోకి ఉరుకుతాను అక్కడొక నిర్వాహకుడు రంగులతోనూ, బ్రష్షుల తోనూ సంసిద్ధంగా ఉంటాడు. నాకొక వినూత్న ఆకారం మలుస్తాడు. మళ్ళా రంగస్థలం ముందుకు తరిమేస్తాడు. 'ప్రదర్శించు–ప్రదర్శించు' అని హెచ్చరిక చేస్తాడు. ఆ సంఘర్షణలో చివరికి నాకే ఆ రంగుల రహస్యం తెలిసిపోతుంది. నేను ధరించే ఆహార్యం నాకే వింతగా కనిపిస్తుంది. నానిర్వహణ నేనే సంతరించుకోగల ననిపిస్తుంది. అప్పుడు నేనొక స్థాయికి చేరుకుంటాను. నన్ను నేనే ఒక గ్రీన్‌రూమ్‌గా రూపొందించుకుంటాను. నేనే స్వయంగా కండక్టర్‌నీ ఏక్టర్‌నీ అవుతాను. నేనే అసంఖ్యాక స్వరూపాలుగా ప్రేక్షకుడినీ అవుతాను. పరమానందకర స్థితిని పొందేవరకు–నేను అనేక పాత్రలు ధరించవలసిందే! అనేక అనుభవాలు పొందవలసిందే!

ఎవరికో ఉత్సాహం కలిగించడంకోసం ఉపన్యాసమూ చేయవలసిందే అపనే ఇపుడు చేయదలచాను.

## అమూల్య రత్నహారం

గురజాడ అప్పారావుగారి కన్యాశుల్కం ఒక అమూల్య రత్నహారం. నేనీవేళ మీముందు మాట్లాడవలసిన విషయాలను నా బహిరంగ ఆలోచనలుగానే పరిగణించవలసిందిగాకోరు తున్నాను. నేను గిరీశం గురించి ఎన్నో కలలు కన్నాను. మహాకవి గురజాడ వారి మానస పుత్రుడుగా గిరీశం గొప్ప బాగ్యశాలి. కన్యాశుల్కం అనే మహానాటకంతో గురజాడ అప్పారావు ఆంధ్ర నాటక సరస్వతి గళంలో భాసమాన రత్నహారం సగౌరవంగా అలంకరించారు. ఆ అలంకారం నేటికి అసదృశంగా కాంతు లీనుతూనే ఉంది. ఆయన ఎంత ప్రేమతో గిరీశం పాత్రను పెంచి పోషించాడో!

నా దృష్టిలో గిరీశం తేలిక స్వభావి కాదు. చుట్ట కాలుస్తూ తిరిగే

పోరంబోకూ కాదు. చేతి బెత్తం తిప్పుకుంటూ, క్షణానికో రంగూ స్వభావమూ మారుస్తూ, తుంటరి సాహసాలు ప్రదర్శిస్తూ, దుష్టచింతన గల దుస్సాహసికుడు కాదు. బాధ్యతారహిత ఆంధ్ర యువజన హృదయానికి గిరీశం ప్రతినిధి. జీవితపు లోలోతులకి మునిగి సామాజిక ఉపరితలానికి ఎన్నో దుఃఖపూరిత విషయాలను తెచ్చినవాడు, ఆ లోతుల నుంచి తెచ్చిన యెండ్రకాయలూ మండూకాలూ ప్రదర్శించి మన సమాజస్వరూపాన్ని ఆట పట్టిస్తాడు.

భారతదేశ పతనానికి అతను పేర్కొన్నానని చెప్పిన పదకొండు కారణాలూ నా దృష్టిలో కాల్పనికం ఎంతమాత్రం కాదు. ఆ పదకొండు కారణాలూ భారతదేశ పతనానికి మౌలిక కారణాలేనని, బాధాకర వాస్తవాలేనని భావిస్తాను. ఎంతోఉదాత్త కళాహృదయంతో అతను మలిచిన చిత్రాన్ని వాస్తవాల పట్టికతో నింపి భగపరచదలచలేదు. అవి ఏమిటో మనలనే ఆలోచించుకోమన్నాడు. అతని జీవితమూ, అతనిప్రయత్నాలూ, వైఫల్యాలూ జాగ్రత్తగా పరిశీలిస్తే, మనకా పదకొండు కారణాలు తప్పక తమంతతామే వ్యక్తమవుతాయనుకుంటాను.

ఆ పదకొండు కారణాలగురించీ ఆలోచిస్తూ నేనే ఎన్నోసార్లు ఆశ్చర్యపోయాను. అందుకే వాటిగురించి మరోమారు మీముందు బహిరంగంగా ఆలోచించదలిచాను.

మనమంతా గిరీశాన్ని ప్రేమిస్తాము. బహుశా అతని బలహీనతలే మనకు ఆకర్షణలేమో! అంతకన్న కారణం ఏముంది? అందుకే నాతోపాటు మీరు అతన్ని కాస్త ఉదారంగా సహించమని కోరుతున్నాను. పూనా డక్కన్ కాలేజీలో తాను లెక్చరిచ్చినట్లు గిరీశం చెప్పుకున్నాడు. వెంటనే మన మనస్సును ఒక సంచలనాత్మక తరంగం తీవ్రంగా తాకుతుంది. మహనీయుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ఉద్యమించిన పవిత్ర స్మృతులు మన హృదయాలలో చెలరేగుతాయి. ఆ మానసిక స్థితిలో గిరీశం బహుశా భారతదేశ భ్రష్టత్వానికి పదకొండు కారణాలనూ నిరూపిస్తూ మహోపన్యాసం చేసే ఉంటాడన్న విశ్వాసం మనకు కలుగుతుంది. ఆ

పదకొండు కారణాలు వాస్తవిక దర్శనం నుంచి వచ్చినవే అని నమ్ముతాను. వాటిని అతడు పూనా డక్కన్ కాలేజీలో ఉద్ఘాటిస్తూంటే–ఆ సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్‌లు అవాక్కయి పోయారని గిరీశం చెప్పిన మాటలను మనం కిమ్మనకుండా విశ్వసిస్తాము. ఆ ప్రొఫెసర్లంతా గిరీశం ఉపన్యాస ప్రవాహాఘాతానికి గురయ్యారు. గిరీశం వివరించిన పదకొండు కారణాలూ దైనందిన జీవితంలో సామాన్యులకందరికి ద్యోతకమయ్యే కల్పనా సత్యాలే! వాటి వల్లనే సమాజం పతనం కావడం సత్యమేనని వారంతా భావించి ఉంటారు. సామాజిక జీవితంలో ఆ వినాశనం స్పష్టమయ్యే రీతిలో గిరీశం విశ్వసనీయంగా చెప్పివుంటాడనే మనం భావిద్దాం! సరిగ్గా నేను ఆదే సందర్భాన్ని మనసుకు తెచ్చుకొని, భారతీయ పతన జీవితం గురించి మీముందు ఆలోచించ నారంభించాను.

**బాతుపిల్ల నీటికెగ పొడిచినట్లు:**

నాకు లాంతరు ఉపన్యాసాలు జ్ఞాపకం వస్తున్నాయి. నా మిత్రుడొకడు ఎప్పుడూ ఒక లాంతరు సహాయంతో ఉపన్యాసాలిస్తూ నన్ను ముగ్ధుణ్ణి చేయడానికి ప్రయత్నించేవాడు. అతను నాకు కాలేజీలో సహ విద్యార్థి. పాశ్చాత్య దేశాలను సమర్థించడంలో గొప్ప వీరుడు! పాశ్చాత్య దేశాల జీవితమూ, సంస్కృతీ అంటే అతనికి ఎనలేని గౌరవం. అక్కడ మానవ శక్తులూ, హక్కులూ సాధారణముగా సహజీవనం సాగిస్తాయని అతను ప్రతిపాదించేవాడు. బారతీయులకు తిరుగులేని అలవాటు ఒకటుందనీ అదేమంటే–పాశ్చాత్యుల పాదార్థిక విజయాలనే గౌరవించడమనీ వక్కాణించేవాడు. భౌతికస్థితినే సంపద్వంతం చేసు కుందుకు తపన పడుతున్నారనీ అతననేవాడు. నిజానికలాంటి అభిప్రాయం దోషభూయిష్టమే. వక్రీకరణమే! భారతీయులు కేవలం పైపై మాటలను పట్టుకుని వ్రేలాడే అనారోగ్యవంతులని అతని ఆరోపణ. నాకతను చేసే ప్రబోధం ఇంకా మితిమీరి పోతుండేది. భారతదేశంలో ఆచరింపబడే మతం వాస్తవ జీవితం నుంచి ఎంతో దూరం నడిచిపోయిందనే వాడు.

నా కారోజుల్లోనే నాటకరంగం పట్ల అభినివేశం ఏర్పడింది. అవకాశం

లభించినపుడల్లా నాటకాల్లో పాత్రలు తీసుకునేవాడిని. నేను బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినందుకు నా మిత్రుడు నన్ను తప్పు పట్టేవాడు. బ్రాహ్మణుడుగా పుట్టడం వల్లనే నేను నటించగలుగుతున్నాననేవాడు. 'బ్రాహ్మడికి నిత్యజీవితంలో నటనే ప్రధానవృత్తి కనుక నీ నటనా కౌశలం బాతుపిల్ల నీటికి ఎగపొడవడంలా సాగుతోంది' అనేవాడు.

'అదెలాగో వివరించు!' అనేవాడిని. 'నాట్యకళ ఒక్క బ్రాహ్మడికే ఎలా సహజ విద్యగా పరిణమించిందని? దాని కతను బ్రాహ్మణ పిల్లలు పసితనం నుంచీ దొంగనటన చేయడానికే అలవాటు పడతారు. ఉదరం కోసం సంధ్యావందనం చేస్తున్నట్లు నటిస్తారు. బ్రాహ్మణ కుర్రాళ్లు ముప్పొద్దులా నటిస్తేతప్ప భుక్తి గడవదు!' అంటూ వాదించి నన్ను చిత్తుచేసేవాడు.

నిజమే మరి. ఆదినుంచే భారతదేశంలో ఈ బానిస బుద్ధి విపరీతంగా పోషింపబడుతూ వచ్చింది అదే ఆత్మపరంగా దివాళాకోరుతనానికి దారిద్ర్యానికీ దారితీసింది. ఈ మృషా మతతత్వాలు భారతీయ యువ హృదయాలను శాశ్వతంగా బలహీనపరచాయి. వయోజనులు క్రియా శూన్యులై పోయారు. జాతిలో పుంసత్వాన్ని నాశనం చేసింది. యదార్థంగా కనిపించేదాన్ని కాదని, కనిపించనిదాన్నే కొలిచి, నమ్మినదాన్నే ఆచరించి చివరికి విరక్తిలో మునిగి, జాతి క్రియాశీలతను కోల్పోయింది. అతను తీవ్రంగా అదిక్షేపించినందుకు మనం బాధపడనక్కరలేదనిపించేది.

### కర్మణ్యత్వంపై ధ్యేయం:

నా మిత్రుని తీవ్రవాద ధోరణితో నా మనస్సు పూర్తిగా ఏకీభవించ లేకపోయేది. అతను వివరించే కారణాలను, హేతువాదాన్నీ మౌనంగా చర్చించుకునేవాడ్ని. నిజానిజాలను పరీక్షించుకునేవాడ్ని. మన జీవితంలో కొంత హాస్యాస్పదమైన వైఖరితో నాకు కొంత ఏకీభావ మేర్పడేది. దానికి కారణం లేకపోలేదు; జీవితానికిగల ప్రధాన ప్రయోజనం కార్యాచరణలోనే వ్యక్తమవుతుంది. మానసిక బలాన్ని ఆచరణ ఫలవంతం చేస్తుంది. బలం మళ్ళీ ఆచరణతో అభివృద్ధి పొందుతుంది. పురోగమించడానికి జీవశక్తి

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=2342

* * *

Read other books of Dr. Avantsa Somasundar @

http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Avantsa+Somasundar&id=879